భవిత

# రత్నధారణ-సూచనలు

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
**జ్యోతిష్య వాస్తు పండితురాలు**
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



★ ప్రతి వ్యక్తికి నవరత్నాలు పనిచేయవని స్పష్టంగా గ్రహించాలి. మనకి నవగ్రహాలలో సరిపోయే గ్రహాలు ఎవరికైనా కొన్నే ఉంటాయి. 9 సరిపోవు. అలాంటప్పుడు ఆ సహాయ పడే గ్రహాల స్థానాన్ని, స్థితిని ఆధారంగా చేసుకొని 'అత్యవసరమైన రత్నం ఒకటి గాని, కొన్ని సందర్భాలలో 2,3 ఉండవచ్చు' అని గమనించి ధరించాలి.

★ నాది కర్కాటక రాశి అని ముత్యం పెట్టుకున్నాను అంటే సరికాదు.

★ ముందుగా మీ జాతకాన్ని పూర్తిగా విశ్లేషించి దానితో గ్రహబలాలను బట్టి మీకు ఉపయోగపడే రత్నాన్ని/ రత్నాలు ఇస్తేనే మీకు మంచి ఫలితం ఉంటుంది.

★ అలా కాకుండా ఆ దశకి ఒక రత్నం, ఆ దశ అయ్యాక వేరే దశకి వేరే రత్నం అంటూ వెడితే ఎన్ని ధరిస్తారు?

★ రాశిని బట్టి, దశను బట్టి, దోషాన్ని బట్టి... ఇలా ఎన్ని ధరించాలి?

★ సరైన రత్నాన్ని పెట్టుకోలేకపోయినా పర్వాలేదు కాని సరికానిది ధరించి ఇబ్బందులు కొని తెచ్చుకోరాదు. అనేకమంది పాఠకులు తమకు ఎవరో ఫలానా రత్నం పెట్టుకోమని చెప్పారని, అది పెట్టుకున్నప్పటి నుంచీ బాధలు పెరిగాయని చెప్తుంటారు. దాని గురించి ఇక్కడ వివరణ ఇవ్వడం జరుగుతోంది.

జ్యోతిష్య శాస్త్రంలో 'పరిహారాలు' చాలా చాలా ముఖ్యం.

1. జపం
2. దానం
3. హోమం/ శాంతి
4. రత్నధారణ
5. దేవాలయ సందర్శన

ఇవి మనిషి మనిషికీ మారుతూ ఉంటాయి. కానీ శాస్త్రం 50 శాతం ఉంటే వాస్తు కూడా 50శాతం ప్రభావం చూపుతుంది. రెండూ కలిపితేనే సంపూర్ణ జీవితం అని పలుమార్లు చెప్పాను. కేవలం దశ బావుందనుకొని వదిలేయకూడదు. దిశను సరి చేయాలి. ప్రతి మనిషికి వాస్తు ప్రకారం 'తూర్పు, ఈశాన్యం, ఉత్తరమే' మంచిది అని అనుకోరాదు. అవి పడక ఇబ్బందులు పడి ఇల్లు అమ్ముకొని అష్టకష్టాలు పడ్డ వారిని అనుభవంలో చూడడం జరిగింది.

ముందుగా మీరు మీ జాతకాన్ని (సరైన సమయం, తేదీ, స్థలం) సరిగ్గావేయించుకున్నాక దానిలో జ్యోతిష్యపరమైన పరిహారాలు పాటించి, వాస్తుపరమైన ఇబ్బందులు కూడా తెలుసుకొని వాటిని అధిగమించి చక్కని జీవితాన్ని పొందాలి. కేవలం వాస్తు అనగానే ఈ మూడు దిక్కులే అందరికీ సరిపోతాయనే భ్రమలో ఉండరాదు. అవి పడితే పర్వాలేదు లేకపోతే కొత్త కష్టాలు ఉంటాయి. కనుక ఎవరైనా సరే పరిహారాలు సరిగ్గా పాటించి మంచి ఫలితాలు పొందవచ్చు.



'దశ బావుంటే దిశ బావుంటుంది' అన్న నానుడి తెల్సుగా? దశ (జ్యోతిషం) ప్రకారం రెమిడీస్ పాటిస్తే మంచి దిశలో (గృహం) ఉండగలం అన్నది తెలుసుకోవాలి. అప్పుడు దశలే దిశలను శాసిస్తాయి.

ఉదాహరణకు, ఎవరన్నా వ్యక్తి విశాఖ నక్షత్రంలో పుట్టి, మిథున లగ్నం అయ్యి జ్యోతిష్కుని సూచన మేరకు (విశాఖ- పుష్యరాగం) రత్నం ధరించి, ఏ 'ఈశాన్యం' గుమ్మం పెట్టుకొని ఇల్లు కట్టుకొని కూడా నానా ఇబ్బందులు పడుతూ.. అదేంటి ఈశాన్యం మంచిది కదా, పుష్యరాగం మంచిది కదా అంటే - అక్కడే సమస్య ఉంది. 'ఈశాన్యం, పుష్యరాగం పడే వ్యక్తులకి అది చక్కని వృద్ధి ఇస్తుంది. ధనం, సంతానం, వృ త్తి.. అన్నింటా వృద్ధి ఉంటుంది. ఈశాన్యం, పుష్యరాగం పడని ఏ మిథున, కన్యా లగ్నాల వారికి ధనం కొరత, సంతాన, వృత్తి ఇబ్బందులు ఉంటాయి అంటే గ్రహించాల్సింది మనకి సరిపడే రత్నాన్ని ధరించాలి అని. ఇంకా కొందరు 'గురు దశ, శుక్ర దశ' చాలా మంచివి కదా అంటారు. కానీ అవి మీకు ఉపయోగపడే దశలా, కాదా అన్నది కూడా చూసుకోవాలి. ఏ కర్కాటక లగ్నంలోనో పుడితే 'శుక్ర దశ' వచ్చినా ఇబ్బందులే ఉంటాయి. కన్య, మిథున లగ్నాలలో పుడితే 'గురు' దశ ఇబ్బందే! ఇవి అన్నీ పూర్తిగా పరిశీలించి చెప్పాలి జ్యోతిషం అనేది. అంతేకాని గురు దశ, శుక్ర దశ .. నీకు తిరుగులేదు అని చెప్పకూడదు.

వాస్తు అయినా, జ్యోతిష్యమైనా తగిన సలహాలు ఇవ్వటం, పరిహారాలు చెప్పటం చాలా చాలా అవసరం.

1. ఏలిన నాటి శని అయినంత మాత్రాన అందరికీ 'నీలం' పనికిరాదు. పొరపాటున అవతల వ్యక్తి ఏ మేషలగ్నంలోనో పుడితే 'నీలం' ధరిస్తే అనేక ఇబ్బందులు పడతాడు.

2. కర్కాటక లగ్నం అని డైమండ్ ధరిస్తే (శుక్రదశ వచ్చిందని) తీవ్రమైన ఇబ్బందులు పడాలి. ఇవన్నీ చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సిన అంశాలు.

చివరగా పూర్తి సమాచారం ఇవ్వకుండా నాది ఫలానా రాశి కనుక ఏ రత్నం పెట్టుకోవాలి? నా పేరు ఫలానా కాబట్టి ఏ రత్నం ధరించాలి? నా పేరును బట్టి జాతకం చెప్పండని ప్రశ్నించడం ద్వారా పూర్తి సమాచారాన్ని తెలుసుకోలేరు. వ్యక్తి పూర్తి సమాచారం (స్థలం, సమయం, తేదీ) ఆధారంగా జాతక చక్రాన్ని తయారుచేసి అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్తాం కానీ ఫోన్లలో చెప్పలేము.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................
పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

**'భవిత' 'సూర్య' ఆదివారం**
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com